

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నగర అధ్యక్షుడు కటారి శంకర్, నాయకులు, కార్యకర్తలు



సంతనూతలపాడులో పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్



కరవదిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజలు



చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నాయకులు

మహానేతను మరువలేము

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి
- వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- పలు చోట్ల సేవా కార్యక్రమాలు

ఒంగోలు: సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కనీ వినీ ఎరుగని స్థాయిలో మేలు చేసిన దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని మరువలేమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు వైఎస్సార్ సీపీ శ్రేణులు నివాళులర్పించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఒంగోలు చర్చి సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ అమలు చేసిన పథకాలు, నిర్మించిన ప్రాజెక్టులు, పూర్తిచేసిన అభివృద్ధి పనుల గురించి పలువురు నాయకులు ప్రసంగించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డితో పాటు నగర అధ్యక్షుడు కటారి శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గుర్రం వెంకయ్య, క్రమశిక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు రాయని వెంకట్రావు, ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్, కృష్ణ బలిజ, సూర్య బలిజ కార్పొరేషన్ల డైరెక్టర్లు తిర్లిక శ్రీనివాసులు, దాసరి కరుణాకర్, సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు, మహిళా విభాగం రీజినల్ కోఆర్డినేటర్ బడుగు ఇందిర, వాల్మీకి కార్పొరేషన్, గౌడ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు నలబోతుల కొండయ్య, తాతా నరసింహగౌడ్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు చింతగుంట్ల సువర్ణ, మైనార్టీ సెల్ నాయకులు మీరావలి, కార్పొరేటర్లు అంగిరేకుల గురవయ్య, గంగవరపు ప్రవీణ్‌కుమార్, వీరాంజనేయస్వామి దేవస్థానం ట్రస్టు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి ఆంజనేయరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చదలవాడ వెంకట రమణారెడ్డి, ఒంగోలు ఎంపీపీ పల్లప్రోలు మల్లికార్జునరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మట్టి రాఘవ, రాయపాటి అంకయ్య, సూర్య రాజేష్, హౌసింగ్ బోర్డు చిన్న, డేవిడ్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి రవణమ్మ, గొర్రెపాటి శ్రీనివాసులు, వెన్నపూస వెంకటరెడ్డి, కోటి యాదవ్, పిడపర్తి మధుసూదన్ రెడ్డి, బత్తుల ప్రమీల, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కోమట్ల స్వామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బొమ్మినేని మురళి, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా జనరల్ సెక్రటరీ సుతారం శ్రీనివాసులు, కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఒంగోలు బుజ్జి, ముల్లంగి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు.



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఒంగోలు ఎంపీపీ మల్లికార్జునరెడ్డి, నాయకులు



వెల్లంపల్లిలో అన్నదానం చేస్తున్న మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి



కొత్తపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గాంధీనగర్‌లో భారీగా అన్నదానం...

వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని ఒంగోలు 33, 37 డివిజన్లలో వైఎస్సార్ సీపీ నాయకులు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం గాంధీనగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నగర అధ్యక్షుడు కటారి శంకర్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 33వ డివిజన్ అధ్యక్షుడు పందీటి జేమ్స్, 37వ డివిజన్ అధ్యక్షుడు గునుపూడి వెంకారెడ్డి, నూర్‌బాషా సంఘం రాష్ట్ర నాయకుడు నాగూర్‌వలి, ఒకటో క్లస్టర్ అధ్యక్షుడు రాయపాటి అంకయ్య, ఒంగోలు ఎంపీపీ పల్లప్రోలు మల్లికార్జునరెడ్డి, జయరామిరెడ్డి, తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో...

ఒంగోలు టౌన్: మండలంలోని కరవది, గుండాయపాలెం, దేవరంపాడు, ఉలిచి, తూర్పు హరిజనవాడ, చేజర్ల, దసరాజుపల్లె, త్రోవగుంట, అంబేడ్కర్‌నగర్, యరజర్ల, సర్వేరెడ్డిపాలెం, చింతల్యగిరి, పెద్ద దేవరంపాడు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కరవది అంబేడ్కర్‌నగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎంపీటీసీ మన్నె శ్రీను, లక్ష్మారెడ్డి, వాకా ప్రసన్న రెడ్డి, పేరకం సుబ్బారావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: మండలంలోని వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోరబోయిన సంజీవరావు అల్పాహారం అందించారు. వెల్లంపల్లి వైఎస్సార్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ హాజరై వైఎస్సార్‌కు నివాళులర్పించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, నాయకులు గుడ్డపాతల రవి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, మజీద్, మద్దా లక్ష్మీనారాయణ, తేళ్ల పుల్లారావు, మేకల కృష్ణారెడ్డి, జవ్వాజి లక్ష్మీనారాయణరెడ్డి, మహేష్, దుద్దు వినోద్, శ్రీరామమూర్తి మస్తానమ్మ, సింగయ్య, హరిబాబు, ఎంపీటీసీలు బొమ్మల దేవదాసు, మేరుగ పద్మ, పైనం ప్రభాకర్, సుబ్బయ్య, సర్పంచ్‌లు బొమ్మల రామాంజనేయులు, నాగమల్లీశ్వరి, అన్వేష్, గజేంద్రం, అరుణ శ్రీకాంత్, వెల్లంపల్లిలో వైఎస్ జగన్ యూత్ కమిటీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. సాయంత్రం 7 గంటల సమయంలో దొడ్డవరంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించి అన్నదానం చేశారు.

నాగులుప్పలపాడు మండలంలో...

మండలంలోని పోతవరం గ్రామంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. సర్పంచ్ శీలం రేణుక సురేష్, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కూనం కృష్ణారెడ్డి, నాయకులు గోరంట్ల అంజయ్య చౌదరి, బత్తుల జయంత్‌బాబు, పూనూరి వెంకట్రామిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: మండలంలోని అల్లూరు, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, మోటుమాల, పాదర్తి, రంగాయపాలెం, కె.పల్లెపాలెం, కొత్తపట్నం, గమళ్లపాలెం, రాజుపాలెం, ఈతముక్కల, మడనూరు, సంకువారిగుంట గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. నాయకులు ఆళ్ల రవీంద్రరెడ్డి, దాచూరి గోపాల్‌రెడ్డి, వీరేపల్లి రామచంద్రారెడ్డి, బంకా శ్రీధర్, తంబి కాంతారావు, సర్పంచ్‌లు కొడూరి గోపి, పూనూరి మాధవి, గాదె సుబ్బారెడ్డి, నంబూరి సూర్యనారాయణ, కారాని జయరావు, వి.ఆనందరావు, కట్టా సౌందర్య, గాలి స్వరూప, కోటేశ్వరరావు, కె.పోలమ్మ, మేడికొండ సునీత, ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, ముట్టే కోటేశ్వరరావు, ఏకొల్లు నాగేశ్వరరావు, బండి శ్రీను, గౌరవరపు శివాజీ, తంబి వెంకటేశ్వర్లు, ద్వారం నాగరాజు, ఎం.సుధాకర్‌రెడ్డి, మోటుపల్లి యానాది, సూరిబాబు, పెద్ది కృష్ణారెడ్డి, రఘురెడ్డి, రాగాల పోలయ్య, వరప్రసాద్, తాత శ్రీనివాసులు, ఎస్.వీరారెడ్డి, టి.చక్రవర్తి, బి.ప్రమోద్‌రెడ్డి, కేశవరపు కోటిరెడ్డి, కసుకుర్తి శ్రీనివాసులు, పార్టీ ఈతముక్కల అధ్యక్షుడు అడిగోపుల లక్ష్మీనారాయణ, బందారు సుబ్బారావు, ఏసురత్నం, మాకాని వెంకటేశ్వర్లు, చేనేత సొసైటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, షేక్ బాజీ, స్వర్ణ సుబ్బారావు, నరసారెడ్డి, పఠాన్ నజీర్, కో ఆప్షన్ మెంబర్ బాజీ, శివారెడ్డి, రామలింగారెడ్డి, వెంకారెడ్డి, ద్వారం మురళి కార్యకర్తలు పాల్గొన్నారు.



పేర్నమిట్టలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న దుంపా చెంచిరెడ్డి



పోతవరంలో నివాళులర్పిస్తున్న నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి



దేవరపాలెంలో నివాళులర్పిస్తున్న గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పులి వెంకటరెడ్డి

వైఎస్సార్ జ్ఞాపకాలు చిరస్మరణీయం

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి: వైఎస్సార్ ప్రజలకు చేసిన సేవలను మరువలేమని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా చీమకుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక పోలీస్‌స్టేషన్, బూచేపల్లి కల్యాణమండపం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. దేవరపాలెంలో స్థానిక నాయకులు గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పులి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పేర్నమిట్ట, సంతనూతలపాడులో పేదలకు చీరల పంపిణీ...

వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని పేర్నమిట్టలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, స్థానిక నాయకులు రావూరి శ్రీనివాసరెడ్డి, కత్తినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంతనూతలపాడులో స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, ఎంపీపీ బీ విజయ చేతుల మీదుగా పంచాయతీ కార్మికులకు చీరలు, ప్యాంట్లు, షర్టులు పంపిణీ చేశారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి

- డీఆర్‌డీవో మాజీ చైర్మన్, సైంటిస్ట్ డాక్టర్ సతీష్‌రెడ్డి

ఒంగోలు: వికసిత భారత్ 2047 లక్ష్యంగా యువత, విద్యార్థులు ముందుకు సాగాలని డీఆర్‌డీవో మాజీ చైర్మన్, సైంటిస్ట్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అకడమిక్ విద్యా సంస్థలు పరిశోధనలకు సంబంధించి డీఆర్‌డీవో ద్వారా అనేక ప్రయోజనాలు పొందడానికి అవకాశం ఉందన్నారు. డీఆర్‌డీవో ఎటువంటి ప్రయోజనాలు అందిస్తోంది, ఎలాంటి అంశాలపై పరిశోధనలకు నిధులు అందిస్తోందనే అంశాలను వివరించారు. ఇస్రో, ఎన్‌పీఎల్ ఢిల్లీ, డీఆర్‌డీవో వంటి అనేక ప్రతిష్టాత్మకమైన సంస్థలు మన దేశంలో పరిశోధనలకు కొన్ని కోట్ల రూపాయల నిధులు అందిస్తున్నాయన్నారు. క్విస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.సూర్యకళ్యాణ్ చక్రవర్తి, డీపీఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి

ఆర్టీసీలో ఉద్యోగం ఇప్పిస్తానని రూ.3.50 లక్షలకు టోకరా

ఒంగోలు టౌన్: ఆర్టీసీలో పర్మినెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. రూ.3.50 లక్షలు తీసుకున్నాడు. తాత్కాలిక ఉద్యోగం ఇప్పించి మొహం చాటేశాడు. చేసిన మోసం చాలు.. తమ దగ్గర తీసుకున్న డబ్బు తిరిగివ్వమని అడిగితే నీకు చేతనైంది చేసుకో.. నయా పైసా ఇవ్వనంటూ బెదిరిస్తున్నాడని బేస్తవారిపేట మండలానికి చెందిన ఒక మహిళ ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు సోమవారం నిర్వహించిన పోలీసు ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా తాళ్లూరు మండలానికి చెందిన ఐదుగురు సభ్యులు కలిగిన ఒక ముఠా తక్కువ ధరకే ట్రాక్టర్ ఇప్పిస్తానంటూ తనతో పాటు మరికొందరి దగ్గర నుంచి రూ.2.50 లక్షలు వసూలు చేశాడని, సంవత్సరం గడుస్తున్నా అడ్రస్ లేకుండా పోయాడని, ట్రాక్టర్లు వద్దు మా డబ్బులు మాకివ్వండి చాలని అడుగుతుంటే చిల్లిగవ్వ కూడా ఇవ్వమంటూ బెదిరింపులకు దిగుతున్నారని ముండ్లమూరు మండలానికి చెందిన బాధితులు ఫిర్యాదు చేశారు. మొత్తం 69 ఫిర్యాదులు వచ్చాయి. ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైం) ఎస్వీ శ్రీధర్ రావు, తాలూకా సీఐ కె.అజయ్ కుమార్, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, ప్రజా సమస్యల వేదిక ఎస్సైలు షేక్ రజియా సుల్తానా, ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ దామోదర్